# Student project work
## on
# Wild animals - Conservation
# వన్య మృగాలు - సంరక్షణ

Submitted
by

Signatu

M. Maheswari
3rd BZC

G. Devi 3rd BZC

(collected the inform
from Papers).

G. Devi
M. Maheswari

05/12/17

## [illegible]

[illegible]

[illegible]

[illegible]

**[illegible] :-**

[illegible]

**[illegible] - [illegible] :-**

[illegible]

# వన్య మృగాల - సంరక్షణ

**పరిచయం** :- 'ప్రకృతి ప్రపంచం' అన్నప్పుడు అందులో సమస్త ప్రాణి కోటి వుంటుంది. వాటి తో పాటే మనిషి. అంతేకాని మనిషి ప్రత్యేకం కాదు. అయితే మానవుడు తనను తాను ప్రత్యేకం అనుకుంటున్నాడు. ఆ భ్రమలోంచి త్వరగా బయటికి రాకపోతే మన తర్వాతి తరం వారికి తినడానికి తిండి గింజలు, వుండడానికి చోటుకు కష్టాలు వుండవు.

ఈ విషయాన్ని మళ్ళీ ఒకసారి మరింత స్పష్టంగా చెప్పబోతోంది రేపటి నుంచి హైదరాబాద్ (17-10-2012) లో జరగబోయే "అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సు". ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని, లేకపోతే మనిషికి మనుగడ లేదని చెప్పుతుంది. ఇటువంటి సందర్భంలో మనం తప్పనిసరిగా చర్చించ వలసిన అంశాలలో "వన్యమృగ సంరక్షణ" అనే ప్రధాన అంశం ముఖ్యమైన ఆవశ్యకమైన విషయం.

## వన్యమృగ సంరక్షణ :-

భూమిపై జీవ ఆవిర్భావం జరిగినప్పటి నుంచి అనేక రకాల ప్రాణులు ఉద్భవించాయి. సరికొత్త ప్రాణులు - రూపాలు ఏర్పడ్డాయి. వాటిల్లో కొన్ని తమదైన ప్రత్యేకతను సంతరించుకున్నాయి ఇంకొన్ని ఉచ్ఛ దశకు చేరకుండానే అంతరించిపోయిన కాలంలో అదృశ్యమైనాయి. అంటే జీవం అనాది నిత్య పరిణామశీలి అన్నమాట. కొన్నివేల కొత్త జీవులు ఉత్పన్నం అవుతుంటే కొన్ని వందల రకాల జీవులు అదృశ్యం అవుతున్నాయి.

## జీవుల రాక - పోకలు :-

జీవ వైవిధ్యం నిలకడగా ఎప్పుడూ లేదు. ఒక్కోసారి హఠాత్తుగా జీవం తామర తంపరగా అభివృద్ధి చెందుతుంది. మరోసారి పెద్ద సంఖ్యలో జీవాలు అదృశ్యం అవుతాయి. దాదాపు 540 మిలియన్ సం॥ క్రితం హఠాత్తుగా రకరకాల జీవులు తెరపైకి రావడం ఓ విస్ఫోటనంగా జరిగింది. ఇలా వృద్ధి చెందిన తర్వాత జీవులు అదృశ్యం కావడం మొదలైంది.

ఉదా॥ ఇలా జీవులు అదృశ్యమవటం 65 మిలియన్ సం॥ క్రితం జరిగినప్పు(డు) "డైనోసార్లు" అంతరించాయి. ఇది సమయానికి మానవుడు పుట్టుకి రావడం జరిగింది. కాని మానవుడు విజ్ఞాన వంతుడు కానంతవరకు ప్రకృతిలో జరిగిన మార్పు సర్వం ప్రాకృతికమైనవి. కాని ప్రస్తుతం మానవుడు ఈ పరిస్థితిని మార్చాడు.↓

పర్యావరణాన్ని తన చర్యల ద్వారా తిరుగులేని రీతిలో ప్రభావితం చేస్తూ, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న మానవుడు, ఆ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని చేస్తున్న ప్రయత్నాలు కూడా ఒక రకమైన కృత్రిమ ఎంపికే అని, ఇందువల్ల జీవ వైవిధ్యం తిరుగులేని రీతిలో దెబ్బతిని సరికొత్త ప్రమాదాలు సంభవిస్తాయని జీవ, పర్యావరణ పరిరక్షకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## వన్యమృగాలు – ఆర్థిక ప్రాధాన్యం :-

ఈనాడు మనకు తెలిసిన అనేక వేల జంతు వృక్షాలలో కొన్ని వందల జాతుల నుండి మాత్రమే మానవుడు ఆర్థిక లాభాన్ని పొందుతున్నాడు.

⇒ జంతువుల నుండి లభించే పదార్థాలలో మాంసం, పాలు, వెంట్రుకలు, చర్మం వంటివి ప్రధానమైనవి.

⇒ ఆదిమ మానవుడు తన ఆహారం కోసం అడవి మృగాలను వేటాడేవాడు. కాని ప్రస్తుతం చట్టరీత్యా నేరం.

⇒ నేడు అడవి మృగాలకు బదులుగా పెంపుడు జంతువులు. మేకలు, గొ[illegible] చేపలు, పందులు ఆహారంగా వాడుతున్నాం.

⇒ జంతువుల చర్మం నుండి తోళ్ళు, వస్త్రాలు, పాదరక్షలు, బెల్టు, తోలుబ్యాగ్ తయారు చేస్తారు.

⇒ జంతువుల కాలేయాల నుండి నూనెలు తయారు చేస్తారు.

ఉదా॥ కాడ్ లివర్ నూనెలో విటమిన్-A + D లు ఉంటాయి.

=> జంతువుల కేశాలనుండి 'విగ్‌'లు, పంది, గుర్రం కేశాల నుండి 'బ్రష్'లను తయారు చేస్తారు.

=> ఇలా ఎన్నో ఉపయోగాలు మనకు ఉన్నా, వాటి "వైవిధ్యం - విలక్షణాలను" మనం ఈ క్రింది మాటల ద్వారా పరిశీలిద్దాం...!



గోల్డ్ ఫిష్




ఆర్పెన్డోలా



ఆఫ్ఘన్ హౌండ్

# విలక్షణం... వైవిధ్యం

- ఫ్లెమింగో పక్షులు పుట్టినప్పుడు బూడిదరంగు శరీరంతో, తెల్ల ఈకలతో ఉంటాయి. కానీ పెద్దవయ్యేకొద్దీ వాటి శరీరం ఆరెంజ్ కలర్‌లోకి మారుతుంది. దానికి కారణం అవి కెరోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటాయి!
- మనుషుల్లాగే హంసలు కూడా తమ పిల్లల్ని వీపు మీద ఎక్కించుకుని తిప్పుతూ ఆడిస్తాయి!
- ఆర్పెన్డోలా అనే పక్షులు గుంపులు గుంపులుగా జీవిస్తాయి. అయితే ప్రతి గుంపులోనూ తప్పకుండా మగ పక్షులకు రెట్టింపు సంఖ్యలో ఆడ పక్షులు ఉండేలా చూసుకుంటాయి!
- ఈల్ చేప పొడవుగా ఉంటుందని అందరికీ తెలుసు. కానీ లంగ్‌ఫిష్ జాతి చేపలు ఏకంగా ఆరడుగుల పొడవు పెరుగుతాయి. 25 పౌండ్ల వరకూ బరువు తూగుతాయి!
- హెడ్జ్‌హాగ్ గుండె నిమిషానికి మూడు వందలసార్లు కొట్టుకుంటుంది!
- ఏనుగులు తమ పిల్లలకు క్రమశిక్షణను నేర్పుతాయి. గుంపుతో కలసి ఉండటం, గొడవలు పడకుండా ఉండటం ఎలాగో స్పర్శ ద్వారా, రకరకాల శబ్దాల ద్వారా వివరిస్తాయి. పొరపాటున పిల్లలు పద్ధతి తప్పితే తొండంతో ఒక్కటిస్తాయట కూడా!
- ఉష్ట్రపక్షి (ఆస్ట్రిచ్) శరీరంలో అత్యంత బలమైనవి కాళ్లు. అవి ఒక్క తన్ను తన్నితే మనిషే కాదు, బలమైన సింహం కూడా నేలకూలాల్సిందే!
- కోకిల తర్వాత అంత మధురంగా పాడగల పక్షి... కార్డినల్. ఎర్రటి శరీరంతో ఎంతో అందంగా ఉండే ఈ పక్షి అమెరికాలో ఎక్కువగా కనిపిస్తుంది!
- చీమలు తమ తోటి చీమలకు సమాచారం ఎలా అందిస్తాయో తెలుసా! తమ శరీరం నుంచి ఒక రసాయనాన్ని విడుదల చేస్తాయి. దానిని గుర్తించి మిగతా చీమలు అనుసరిస్తాయి!
- ప్రపంచంలో దాదాపు మూడు వేల రకాల దోమలున్నాయి. కానీ కేవలం మూడు రకాల దోమలు మాత్రమే వ్యాధులకు కారణమవుతాయి! అయితే నిజానికి దోమలకు మనుషుల కంటే గుర్రాలు, పక్షుల రక్తం నచ్చుతుందట!
- పులులకు ఒంటరిగా ఉండటం చాలా ఇష్టం. అవి రాత్రిపూట ఒంటరిగా వేటకు వెళ్లడానికే మొగ్గుచూపుతాయి!
- జీబ్రాలు ఆరెంజ్ కలర్‌ని గుర్తించలేవు!
- ఆఫ్ఘన్ హౌండ్ జాతి కుక్కలు మొరగలేవు!
- రొయ్యలన్నీ మగవిగానే పుడతాయి. కాస్త పెరిగాక అవి ఆడవిగా మారతాయి!
- ప్రపంచంలోనే అత్యంత పెద్ద పక్షి ఆస్ట్రిచ్. కానీ విచిత్రమేమిటంటే... దాని మెదడు దాని కన్నుకంటే చిన్నగా ఉంటుంది!
- పిల్లులకు అక్షరాలా వంద స్వరపేటికలు ఉంటాయి!
- జంతువులకే రారాజు సింహం! కానీ అది ధ్రువప్రాంతపు ఎలుగుబంటిని చూస్తే పారిపోతుంది. ఎందుకంటే దానిముందు సింహం బలం ఎందుకూ పనికిరాదు!
- ఎద్దులు నలుపు, తెలుపు తప్ప మరే రంగునూ గుర్తించలేవు! అలాగే ఆవులు ఎరుపు, ఆకుపచ్చ రంగుల్ని గుర్తించలేవు!
- హార్న్‌డ్ టోడ్ అనే కప్పకు కోపం రాకూడదు. ఒకవేళ వస్తే అది తన కళ్లనుంచి రక్తాన్ని చిమ్ముతుంది!
- గోల్డ్‌ఫిష్‌కి షార్ట్ టర్మ్ మెమరీ లాస్ ఉంది. పాపం అది ఏ విషయాన్నైనా మూడు సెకన్ల కంటే ఎక్కువ గుర్తుపెట్టుకోలేదు!
- అత్యంత వేగవంతమైన జంతువు అని చెప్పుకునే చిరుతపులికి ఓ వీక్‌నెస్ ఉంది. అదేంటంటే, అది గట్టిగా అరవలేదు. ఒకవేళ అరిచినా పిల్లిలా కిచకిచలాడినప్పుడు, కుక్క




తోడేలు



పాండా



జెల్లీ ఫిష్



హార్న్‌డ్ టోడ్





కార్డినల్



హెడ్జ్ హాగ్

మూలిగినప్పుడు వచ్చే శబ్దంలా ఉంటుంది!

- ఆర్మడిల్లో అనే జంతువు నీటి అడుగున కూడా నడవగలదు!
- పిల్లికి ఒక్కో చెవిలోనూ ముప్ఫై రెండు కండరాలు ఉంటాయి!
- ఫ్లయింగ్ ఫ్రాగ్ జాతి కప్పల శరీరం పగటిపూట నీలం-ఆకుపచ్చ రంగుల్లో ఉంటుంది. కానీ సూర్యకాంతి తగ్గాక ఆకుపచ్చగాను, రాత్రి నల్లగాను మారిపోతుంది!
- షార్క్ శరీరంలో ఒక్కటి కూడా గట్టి ఎముక ఉండదు. మరో సంగతి, దానికి అద్భుతమైన వినికిడి శక్తి ఉంది. ఐదు వందల మీటర్ల దూరంలో ఏదైనా చిన్న చేప ఉన్నా దాని కదలికల్ని పసిగట్టేస్తుంది!
- మంచినీళ్లు తాగే సమయంలో జిరాఫీలు పరిసరాల్ని ఏమాత్రం గమనించలేవు. అందువల్ల వేటగాళ్లు, జంతువులు ఎక్కువగా ఆ సమయంలోనే వాటిమీద దాడి చేస్తూ ఉంటారు!
- నేలమీద కూడా తిరగగలిగినా కప్పలు నీటికి దగ్గర్లోనే ఎందుకు ఉంటాయో తెలుసా? వాటి చర్మం కనుక పూర్తిగా పొడిబారిపోతే అవి చనిపోతాయి!
- తోడేళ్ల శరీరంపై బొచ్చు రెండు పొరలుగా ఉంటుంది. ఒక పొర వేడి నుంచి కాపాడితే, మరొకటి చలి నుంచి కాపాడుతుంది!
- ఈ ప్రపంచంలో అన్ని జంతువులకంటే పెద్దగా అరవగలిగేది నీలి తిమింగలం ఒక్కటే. దాని అరుపు నుంచి 188 డెసిబుల్స్ శబ్దం వెలువడుతుంది. అది దాదాపు ఎనిమిది వందల కిలోమీటర్ల వరకూ వినిపిస్తుంది.
- మిడత శరీరంలోని కండరాలు మనిషి కండరాల కంటే వెయ్యిరెట్లు బలంగా ఉంటాయి!
- పాములు కళ్లు మూసుకున్నా, వాటి కనుగుడ్లు పరిసరాలను చూడగలవు!
- ప్రపంచంలో దాదాపు 372 రకాల రామచిలుకలు ఉన్నాయి!
- కొన్ని రకాల తాబేళ్లకు ఓ ప్రత్యేక లక్షణం ఉంది. అవి తమ గుడ్లను వేడి ప్రదేశాల్లో పొదిగితే మగపిల్లలు పుడతాయట. అదే శీతల ప్రదేశాల్లో పొదిగితే ఆడవి పుడతాయట!
- దుప్పికి ప్రతి సంవత్సరం కొమ్ములు రాలిపోయి... వాటి స్థానంలో కొత్త కొమ్ములు మొలుస్తాయి!
- గుడ్లగూబలు దూరంగా ఉన్నవాటిని తప్ప దగ్గరగా ఉన్నవాటిని చూడలేవు!
- పాములు నాలుక ద్వారా వాసన చూస్తాయి!
- పిగ్మీ మార్మొసెట్ అనేది ప్రపంచంలోనే అత్యంత చిన్న కోతి. దాని బరువు కేవలం 120 నుంచి 140 గ్రాములు ఉంటుంది!
- బల్లుల కంటి నిర్మాణం చాలా విచిత్రంగా ఉంటుంది. అందుకే అవి ఒకేసారి రెండు దిక్కులకు చూడగలవు!
- సీతాకోక చిలుకలకు రెండు రెక్కలు ఉన్నట్టుగా కనిపిస్తుంది. కానీ నిజానికి వాటికి నాలుగు రెక్కలుంటాయి!
- పిల్లలు పుట్టిన తర్వాత మగపాండాలు ఆడపాండాలను వదిలి వెళ్లిపోతాయి. ఆడ పాండాలే పిల్లల్ని పెంచి పెద్ద చేస్తాయి!
- జెల్లీఫిష్‌కు మెదడు ఉండదు!
- నీటి ఏనుగులు నీటిలోనే పిల్లలకు జన్మనిస్తాయి!
- 'కోయలా'ల వేలిముద్రలు మనుషుల వేలిముద్రలను పోలి ఉంటాయి!
- జీబ్రాలన్నిటి శరీరమ్మీదా నల్ల చారలు ఉంటాయి. కానీ ఏ రెండిటి ఒంటిమీద చారలూ ఒకేలా ఉండవు!



పిగ్మీ మార్మొసెట్



లంగ్ ఫిష్



కోయలా

⇒ వన్యప్రాణులైన ఏనుగు దంతాలు తో ఎంతో విలువైన వస్తువులను తయా
చేయడం, పులి చర్మంను కళాత్మక కార్యక్రమాలకి ఉపయోగించి
జరుగుతోంది. అయితే ఇవి చట్టరీత్యా నేరం.

# వన్యమృగాలు - అంతరించిపోవడం :-

జీవరాశికి తొలగిస్తూ, ఆ జాతుల్ని అంతరింపచేస్తూ, అడవుల్ని, చెట్లని కొట్టడం అంటే మన రక్త మాంసాల్ని అమ్ముకొంటూ మనం జీవనాన్ని సాగిస్తున్నట్లే. పర్యావరణాన్ని తన చర్యల ద్వారా తిరిగిరాని రీతిలో ప్రభావితం చేస్తూ, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న మానవుడు. అతడి చర్యలు పర్యావరణ పరిరక్షకులని, పర్యావరణ ప్రేమికులని ఆందోళనలు కల్గిస్తున్నాయి. ఇలా మన దేశం లో, మన రాష్ట్రంలో, ప్రపంచంలో అంతరించిపోతున్న జంతువుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం ... !

## దేవాంగ పిల్లి :-

* ఇది రాత్రివేళల్లో సంచరించే ప్రాణి
* ఇది కేవలం 275 - 300 గ్రాముల బరువు వుంటుంది.
* ఇది ఎరుపు గోధుమ రంగులో వుండును.
* ముళ్ళ పొదలపై వుంటూ, చాలా తక్కువ బరువును కల్గి వుండడంతో చాలా వేగంగా చెట్లను ఎక్కగలదు.
* 12 - 15 సం॥ వరకు జీవిస్తుంది. ఆకులు - పుష్పాలు తినే శాఖాహారి.
* యూనియన్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసర్వ్ (IUCN) వైల్డ్ లైఫ్ Act - 1972 ప్రకారం ఇది "అంతరించే జీవిగా" పరిగణిస్తున్నారు.



**రాత్రి వేళ సంచరించే దేవాంగ పిల్లి**

ఈ జంతువు అంతరించిపోయే దశలో ఉంది. బరువు కేవలం 275 నుంచి 300 గ్రాముల ఉంటుంది.
రాత్రి వేళల్లో మాత్రమే సంచరిస్తుంది. పగలు ఎట్టి పరిస్థితుల్లోనూ కనిపించదు. శరీరం పొడవుగా
ఉంటుంది. కాళ్లు , వేళ్లూ అన్నీ కూడా మనిషిని పోలి ఉంటాయి. ముఖం చిన్నది. గుండ్రని పెద్దకళ్లు.
ఎరుపు, గోధుమ రంగులో ఉంటుంది. ముళ్లపొదల వంటి చెట్లపై సంచరిస్తుంది. చెట్టు చిటారుకొ
మ్మలోని రెమ్మవరకూ ఎక్కగలదు. బరువు తక్కువగా ఉండటంతో చాలా వేగంగా చెట్లను ఎక్కగ
లదు. ఏడాదిలో రెండుసార్లు సంపర్కం చెంది సంతానోత్పత్తి చేస్తుంది. 166 రోజుల నుంచి 169
రోజుల వరకు గర్భం ధరిస్తుంది. 12 నుంచి 15 సంవత్సరాల వరకు జీవిస్తుంది. ఆకులు, పుష్పాలు
తినే శాఖాహారి. ప్రత్యేక సందర్భాల్లో పక్షుల గుడ్లు కూడా తినగలదు. యూనియన్‌ఫర్ కన్సర్వేషన్
ఆఫ్ నేచుర్ అండ్ నేచురల్ రిసర్వ్ (ఐయుసీఎన్) వైల్డ్‌లైఫ్ యాక్ట్ -1972 ప్రకారం అంతరించే జాతికి
చెందిన జంతువుగా దీన్ని పరిగణిస్తున్నారు. ఒకవేళ వేటాడితే దోషులపై చట్టరీత్యా కఠిన చర్యలు
ఉంటాయి.

=> గడ్డి జింక :-

* అంతరించి పోతున్న జంతువులలో గడ్డి జింక (మౌస్ డీర్) ప్రధానమైనది.

* గడ్డి జింకను తిరుమలలోని కుమారధార తీర్థం పరిధిలో అటవీ శాఖాధికారులు కనుగొనడం జరిగింది.

* సాధారణంగా గడ్డి ప్రాంతాల్లో సంచరించే ఈ గడ్డి జింకల సమూహం గత కొన్ని సం॥లుగా శేషాచలంలో కనిపించడం లేదు.

* బయోరిజర్వ్ నిపుణుల తాజా పరిశోధనల్లో వీటి జాడను గుర్తించి ఫోటోలతో పాటు, రికార్డుల్లో పొందుపరచడం జరిగింది.

* గడ్డి జింక తన శరీరంపై అనేక సంఖ్యలో చారలను కలిగి ఉండి, వేగంగా పరిగెత్తగలవు.

* అంతరించి పోతున్న ఈ గడ్డి జింకలను శ్రీ వెంకటేశ్వర అభయారణ్య ప్రాంతంలో మరింత పరిరక్షణకై చర్యలు ముమ్మరం చేశారు.



**గడ్డి జింక, అరుదైన జాతుల గుర్తింపు**

అంతరించిపోయే దశలో ఉన్న గడ్డిజింక ( మౌస్‌డీర్) తిరుమలలోని కుమారధార తీర్థం పరిధిలో గుర్తించారు. సాధారణంగా గడ్డి ప్రాంతాల్లో సంచరించే ఈ గడ్డి జింకల సంచారం గత కొన్నేళ్లుగా శేషాచలంలో పెద్దగా కనిపించలేదు. బయోరిజర్వు నిపుణుల తాజా పరిశోధనల్లో వీటి జాడను గుర్తించి ఫొటోలతోపాటు రికార్డుల్లో పొందు పరచటం విశేషం. అరుదైన అడవి కోడి (పెయింటెడ్ స్పర్‌ఫోల్)ని కూడా గుర్తించారు. ఇక వేలాది సంఖ్యలో చుక్కల జింకలు, కణుతులు, దుప్పులు, రేసుకుక్కలు, అడవి పందులు, ఎలుగుబంట్లు, నెమళ్లు, అడవికోళ్లను కూడా గుర్తించారు.

-> <u>పునుగు పిల్లి</u> :-

* భారతదేశంలో హిమాలయ పర్వత శ్రేణులలో తప్ప మరెక్కడా కూడా కనిపించని అరుదైనా జాతిగా పునుగు పిల్లి రికార్డుల్లోకి చేరింది

* అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే? ఈ పునుగు పిల్లి మన జిల్లా చిత్తూరు జిల్లాలోని తిరుమల కొండలలో కనబడడం ఆనందించ దగిన విషయం.

* ఇది ఎలుకలు, బల్లులు, చిన్నపక్షులు, క్రిమికీటకాలు, పండ్లు ను తింటుంది.

* సింధ్, పంజాబ్, హిమాలయ పర్వతం, శ్రీలంక, బర్మా దేశాల్లో వీటి సంతతి ఎక్కువగా విస్తరించి ఉంది.

* ఇది సహజంగా బొరియలలో, గుబురు పొదల్లో నివసిస్తుంది.

**పునుగుపిల్లి**



- భారతదేశంలో హిమాలయపర్వత శ్రేణుల్లో తప్ప మరెక్కడా కనిపించని అరుదైన జాతిగా పునుగుపిల్లి రికార్డుల్లోకి చేరింది. అలాంటి జాతి జంతువు వేంకటేశుడు కొలువైన తిరుమల శేషాచల కొండల్లో మాత్రమే కనిపించటం విశేషం. తన సేవ కోసమే అన్నట్టుగా పునుగు పిల్లిని తాను కొలువైన సప్తగిరుల్లోనే ఆవాసం కల్పించినట్టుగా పౌరాణిక కథనం.
- ఇది మూడు అడుగుల పొడవు. ఒక అడుగు పొడవు గల తోక ఉంటుంది. శరీరంపై ముదురు గోధుమ, బూడిదరంగులతో వరుస చుక్కలు, చారలు ఉంటాయి. స్వాభావికంగా బిడియంతో కూడిన భయపడే మనస్తత్వం కలిగిన సున్నిత జంతువు.
- సహజంగా భూమిలోని బొరియలు, రాతి గుహలు, గుబురైన పొదల్లో నివసిస్తుంది. 1.5 నుంచి 2 కేజీల్లోపు బరువు ఉండటం వల్ల నిటారుగా ఉన్న చెట్లను సైతం చాలా సునాయాసంగా ఎక్కేస్తుంది.
- ఎలుకలు, బల్లులు, చిన్నపక్షులు, క్రిమికీటకాలు, పండ్లు దీనికి సాధారణ ఆహారం. బెర్రీ పండ్లను అత్యంత ఇష్టంగా ఆరగిస్తుంది.
- సింధ్, పంజాబ్, హిమాలయ పర్వత సానువుల్లోనూ, శ్రీలంక, బర్మా దేశాల్లో వీటి సంతతి ఉంది.
- పునుగు పిల్లి తిరుమలేశుని సేవలో తరిస్తోంది. అభిషేకానికి ముందు నిర్వహించే కైంకర్యాల్లో మూలమూర్తికి పునుగుతైలంతో లేపనం చేస్తారు. స్వామి సుగంధ పరిమళ భరిత సువాసనలతో భక్తులను కటాక్షిస్తారు. ఏడుకొండలవాడికి × పునుగుగిన్నె సేవ₹ పేరుతో నిర్వహించే ఈ సేవకు టీటీడీ ఏర్పడిన 1933లోనే ప్రత్యేకంగా దిట్టం ఖరారు చేయటం ఈ సేవకున్న ప్రాధాన్యత తెలుస్తుంది.

=> ఏనుగులు :-

* వన్య ప్రాంతాలలో నివసించే పెద్ద జంతువులలో ఏనుగు ప్రధానమైనది.

* శేషాచలం అడవులలోని దట్టమైన అడవి పెరుగుదలకు ప్రధా[న] కారణం ఈ ఏనుగుల ఆవాసం.

* 2012 సం॥ జూన్ 2-4 వ తేది వరకు నిర్వహించిన గణాంకాల్లో మొత్తం 17 ఏనుగులు ఉన్నట్లు నిర్ధారణ జరిగింది.

* ఏనుగులు గడ్డిని, పెద్ద చిన్న వృక్షాలను ఆహారంగా తీసుకుంటూ పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడడంలో కీలక పాత్రను పోషిస్తుంది.

* నేడు తిరుపతి జూ లాంటి ప్రాంతాలలోను, శ్రీ వేంకటేశ్వర అభయారణ్యం లో వీటి సంచారాన్ని మనం చూడవచ్చు.

## శేషాచలంలో 17 ఏనుగుల ఆవాసం



1970కి ముందు తలకోన నుంచి తిరుమల శేషాచలం మీదుగా బాలపల్లె రేంజ్ వరకు ఏనుగుల సంచారం ఉండేది. తర్వాత వివిధ కారణాలతో అడవులు తగ్గటంతో ఏనుగులు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లాయి. ఇటీవల అటవీశాఖ చట్టాలపై ప్రజలకు అవగాహన కలగటం, అటవీ ఆక్రమణలు కూడా తగ్గటంతో ఏనుగులు, ఇతర జంతు సంతతి క్రమంగా పెరుగుతోంది. రెండుమూడేళ్ల నుంచి ఏనుగులు శేషాచల బయోస్ఫియర్ పరిధిలో సంఖ్యాపరంగా అభివృద్ధి చెందుతుండటం శుభసూచికం. శేషాచలంలో ఏనుగుల ఆవాసం దట్టమైన అడవి పెరుగుదలకు నిదర్శనమని పర్యావరణ, ఫారెస్ట్ విభాగం నిపుణుల విశ్లేషణ.

- ఈ ఏడాది జూన్ 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించిన ఏనుగుల గణాంకాల్లో మొత్తం 17 ఏనుగులు ఉన్నట్టు గుర్తించారు. తరచూ ఇవి తలకోన ఎగువ ప్రాంతం నుంచి తిరుమలలోని కుమారధార, పసుపుధార నీటి సరఫరా ప్రాజెక్టుల మీదుగా మామండూరు వరకు రాకపోకలు సాగిస్తూ తమ జీవనాన్ని విస్తరించుకుంటుండటం విశేషం.

⇒ **కలుబెర్ స్నేక్ :-**

* మన జిల్లాలోని శేషాచలంలో బయోస్పియర్ రిజర్వ్ కింద జరిపిన పరిశోధనల్లో దేశంలోనే ఇంతవరకు గుర్తించని "కలుబెర్" జాతి పామును రెండు రోజుల ముందు (8-10-12) బయోస్పియర్ రిజర్వ్ పరిశోధనల్లో కనుగొన్నారు.

* శేషాచలంలో నిర్వహించిన పరిశోధనల్లో ఇంతవరకు తూర్పు కనుమల్లో గుర్తించని మూడు రకాల పాములను "M. భూపేష్ గుప్తా" కనుగొని రికార్డు సాధించారు.
  > బ్రౌన్ స్నేక్
  > ఎర్త్ స్నేక్
  > స్లెండర్ కోరల్ స్నేక్.

* దేశంలో మొత్తం 270 పాములను గుర్తించగా, APలో 42 రకాల పాములు ఉన్నాయి. వాటిలో రక్తపింజరి, నాగుపాము చాలా ప్రమాదకరమైన, విషపూరిత పాములు.



**సరికొత్త కలుబెర్ స్నేక్**

శేషాచలంలో బయోస్పియర్ రిజర్వు కింద జరిపిన పరిశోధనల్లో దేశంలోనే ఇంత వరకు గుర్తించని 'కలుబెర్' జాతి పామును రెండు రోజుల ముందు బయోస్పియర్ రిజర్వు పరిశోధనల్లో గుర్తించారు. పరిశోధకుడు ఎం.భూపేష్ గుప్తా శేషాచలంలో నిర్వహించిన పరిశోధనల్లో ఇంతవరకూ తూర్పు కనుమల్లో గుర్తించని స్లెండర్ కోరల్ స్నేక్, ఎర్త్‌స్నేక్ (మట్టి పాము), బ్రౌన్‌స్నేక్‌ను కూడా ఇక్కడే కనుగొని రికార్డుల్లో ఎక్కించారు. భారతదేశంలో మొత్తం 270 పాములను గుర్తించగా ఆంధ్రప్రదేశ్‌లో 42 రకాలున్నాయి. శేషాచలంలో ఇప్పటి వరకు నిర్వహించిన పరిశోధనల్లో 27 రకాల పాములను గుర్తించారు. ఇందులో కోబ్రా (నాగుపాము), కట్ల పాము, రక్తపింజరి, గుడ్ల పింజరి , బాంబూ పిటునైజర్, స్లెండర్ కోరల్ స్నేక్ వంటి అత్యంత విష పూరితమైనవి.

=> సావోల :-

* 1992 లో వియత్నాం లో సావోల కనుగొనబడింది.

* రెండు పదునైన కొమ్ములతో కనబడే, సావోల "ఆసియా ఒంటికొమ్ము గుర్రం" గా పిలవబడుతుంది.



బెదురుచూపుల సాల

* బ్యార్నలింగ్ అనే బయో శాస్త్రవేత్త, "సావోల ప్రత్యేకమైన జంతువు. దురదృష్టవశాత్తు ఇది ఇప్పటికే అంతరించిపోతున్న జంతువుల జాబితాలో చేరింది. అని ఆవేదన చెందారు.

* "ఆటవిక నుండి ఆవాసం" దీనిగా IUCN సంస్థ దీని పరిరక్షణకు కృషి చేస్తోంది.

=> ముక్కులేని కోతి :-

* మెకాంగ్ నది, అన్నామైట్ కొండలు, వియత్నాం అడవుల లో మాత్రమే కనబడే కోతి ముక్కులేని కోతి.

* ఇది పూర్తిగా శాకాహారి.



[redacted]... ముక్కులేని కోతి!

* ఇది ఎక్కువగా పెద్దపెద్ద చెట్లపై నివసిస్తూ, పండ్లు, ఆకులను ఆహారంగా తీసుకుంటుంది.

* ఇది చాలా అరుదు జంతువు. అందుకే ఏ జంతువు కష్టం చూసినా, అటువంటి జరుగుతున్నట్లు కనిపించినా పై రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం చెప్పిందని W.W.F సంస్థ నిర్వాహకులద్వారా తెలుస్తోంది.

## ⇒ బంగారు బల్లి :-

* బంగారు బల్లి పేరు వినగానే మనకు తమిళనాడులోని కాంచీపురం మీనాక్షి ఆలయం గుర్తుకు వస్తుంది. అలాంటి బల్లి నిజంగానే మనకు కనబడితే?! అప్పుడు మీరు విన్నది నిజమే! ఇలాంటి బంగారుబల్లి మన తిరుమల కొండల్లో కనబడుతుంది.


* దీని శాస్త్రీయ నామం - "కాలొడాక్టిలోడస్".

* ఇది రాత్రిపూట సంచరించే నిశాచర జీవి. బంగారువర్ణం పోలిన ముదురుపసుపు లేత పసుపు రంగుల్లో మెరిసినట్టు ఉంటుంది.

* ఇవి 150 మిల్లీ మీటర్ల నుంచి 180 మిల్లీ మీటర్ల వరకు పెరుగుతాయి.

* ఈ జాతికి చెందిన బల్లులను ఒకసారి శ్రీలంకలో కనిపించిందట. అందుకే ఇది అరుదైన జాతిగా పరిగణిస్తూ అంతరించే జాతుల్లో చేర్చింది.

### తిరుమల కొండల్లో బంగారు బల్లి



- బంగారు బల్లి పేరు వింటేనే తమిళనాడులోని కాంచీపురం మీనాక్షి ఆలయం గుర్తుకొస్తుంది. అక్కడి ఆలయంలో బంగారు తొడుగులతో ఏర్పాటు చేసిన బల్లిని తాకితే పాపాలు తొలగి పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం. అయితే నిజంగానే బంగారు బల్లిని దర్శించే భాగ్యం తిరుమల అడవుల్లో కలుగుతుంది.
- బంగారు బల్లి శాస్త్రీయనామం కాలొడాక్టి లోడస్ అరీస్. ఇది రాత్రిళ్లలో సంచరించే నిశాచర జీవి. బంగారు వర్ణం పోలిన ముదురు పసుపు, లేత పసుపురంగులో మెరిసినట్టు ఉంటుంది. ఇవి 150 మిల్లీ మీటర్ల నుంచి 180 మిల్లీ మీటర్ల వరకు పొడవు పెరుగుతాయి. రాతి గుహలు వీటి నివాసానికి అనుకూలం. సూర్యరశ్మి పడని, వేడి తగలని ప్రదేశాల్లో కనిపిస్తాయి. గుహల సందుల్లోని తేమ ప్రాంతాలంటే మహా ఇష్టం.
- ఇలాంటి భౌగోళిక ప్రకృతి సహజ సిద్ధ ప్రదేశాలు శేషాచల పర్వత శ్రేణుల్లో మాత్రమే ఉండటం విశేషం. ఈ శేషాచల అడవిలోని చక్ర తీర్థం, రుద్రగళ (యుద్ధగళ) తీర్థం తదితర చల్లటి ప్రదేశాలకు మాత్రమే ఈ బంగారు బల్లి పరిమితం.
- సాధారణంగా చీకటిపడ్డాక రాత్రి గుహల సందుల నుంచి వెలుపలకు వస్తాయి. అనుకూల వాతావరణంలో జనం చడీచప్పుడు లేని సందర్భంలో మాత్రమే పగటి పూట బయటకు వస్తాయి. సూర్యరశ్మి తగిలినా, శబ్దం విన్నా కనిపించవు. ఒక్కోసారి 40 నుంచి 50 గుడ్లు పెడతాయి. ఇళ్లలో ఉన్న సాధారణ బల్లులకంటే గట్టిగా అరుస్తాయి. ఈ శబ్దం చాలా వింతగా ఉంటుంది.

## వన్యమృగ సంరక్షణ - తదితర చర్యలు

అదృష్టవశాత్తు సమయం మించిపోకుండా మానవుడు తన త
తెలుసుకోగలగడం వల్ల వన్యజీవుల రక్షణార్థం అనేక జాగ్రత్తలు ప్రవే
పెట్టబడినాయి.

భారత ప్రభుత్వం కూడా వన్యజీవుల ప్రాముఖ్యతను గుర్తించి, వా
రక్షించే అనేక కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో ప్రధానమైనది "1972
వైల్డ్ లైఫ్ Act-72". ఇందులోని గల ప్రధానాంశాలు:-

(i) వన్య సంరక్షణ.

(ii) వన్యమృగ సంహారం చట్టరీత్యా వ్యతిరేకమైనదిగా ప్రకటించడం.

(iii) జంతువుల వేటను అరికట్టడం

(iv) వన్యమృగ వ్యతిరేక చట్టాలను ఎవరైతే చర్యలకు వ్యతిరేకంగా, కఠినంగా అలాంటి వారిని శిక్షించడం.

(v) పర్యావరణ వన్యజీవుల సమస్యల పరిష్కారానికై దేశంలో గల విశ్వవిద్యాలయాల ఆధీనంలో ప్రత్యే చర్యలు తీసుకోవ

(vi) "వన మహోత్సవం" ను ఆగస్టు ప్రారంభ వారంలో ప్రతి పాఠశాలలో (1- 10th) అనేక జరిగేలా చర్యలు గైకొనడం.

(vii) పర్యావరణ విద్యను ప్రాథమిక / ప్రాథమికోన్నత స్థాయిల్లో ప్రవేశ పెట్టి పర్యావరణ ప్రియులుగా విద్యార్థులను తీర్చి

(viii) అనేక అడవులను, సంరక్షిత అడవులుగా ప్రకటించడం. మొదల

## బయో రిజర్వ్ - తిరుమల

వన్యప్రాణి సంరక్షణలో భాగంగా మన రాష్ట్రంలోని శేషాచలం కొండలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతి లోని తిరుమల దేవస్థానం మరియు కొండను జాతీయ స్థాయిలో 1989లో శేషాచలాన్ని "శ్రీ వెంకటేశ్వర అభయారణ్యం" గా ప్రకటించారు. 2010 సెప్టెంబరు 20 న 'శేషాచల బయోస్ఫియర్ రిజర్వ్'గా భారత పర్యావరణం, అటవీ శాఖ ప్రకటించినది. శేషాచలం అడవులు ఎన్నో రకాల జీవ జంతు జాతులకు నిలయంగా ఉంది.


ముంగీస

ఉదా:: ఏనుగులు,
పునుగు పిల్లి,
అడవి పిల్లి,
చుక్కల జింక,
బెట్టు ఉడత.
రేసుకుక్కలు.


బెట్టు ఉడత


రేసు కుక్క

* "శేషాచలం బయోస్ఫియర్ రిజర్వ్" లో గల ప్రత్యేకతలు :

### బయో రిజర్వుతో జీవ వైవిధ్య పరిరక్షణకు శ్రీకారం

తిరుమల శేషాచల పరిధిలోని కొండలు భౌగోళిక విశిష్టమైన సర్పాకృతి (పాము)లా కనబడతాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగమై చిత్తూరు, కడప జిల్లాల్లో 4756 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో వ్యాపించాయి. తిరుమల కొండల్లో మొదలై కర్నూలు జిల్లాలోని కుందేరు నది వరకు వ్యాపించి ఉన్నాయి. జీవవైవిధ్యం ఎక్కువ మోతాదులో ఉండటంతో జాతీయ స్థాయిలో 1989లో శేషాచలాన్ని శ్రీవేంకటేశ్వర అభయారణ్యంగా ప్రకటించింది. 2010 సెప్టెంబరు 20న 'శేషాచల బయోస్పియర్ రిజర్వు' గా భారత పర్యావరణ, అటవీ శాఖ ప్రకటించింది. తిరుపతిలో బయోస్పియర్ ల్యాబ్ స్థాపించి జీవవైవిధ్య పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ఏసీఎఫ్) ఎన్‌వీ శివరాంప్రసాద్, పరిశోధకుడు భూపేష్ గుప్తా, సిబ్బందితో కలసి పరిశోధనలు చేస్తూ సరికొత్త జీవ జాతులను గుర్తిస్తున్నారు.

**జీవ వైవిధ్యం- విభిన్నం**

- శేషాచలం అడవులు ఎన్నో రకాల జీవ జంతు జాతులకు నిలయంగా ఉంది. క్రూర జంతువులు, సాధు జంతువులు, క్షీరదాలు, పక్షులు, సరీసృపాలు, ఉభయ చరజీవులు, కీటకాలు, సూక్ష్మ జీవులు, శిలీంధ్రాలున్నాయి.
- ఇప్పటి వరకూ 38 రకాల క్షీరదాలను గుర్తించారు. ముఖ్యమైనవి ఏనుగులు, చిరుతపులి, రేసుకుక్కలు, ఎలుగుబంటి, పునుగుపిల్లి, గుంటనక్కలు, అడవిపంది, అడవిపిల్లి, ముంగీస, కణితులు, దుప్పులు, చుక్కల జింక, కొండ గొర్రె, బెట్టు ఉడత, దేవాంగ పిల్లి ఉన్నాయి. ఇందులో దేవాంగపిల్లి, పునుగు పిల్లి, బెట్టు ఉడత అరుదైనవి.
- ఇక్కడ క్షీరదాలతోపాటు 178 రకాల పక్షిజాతులను కూడా గుర్తించారు. ఇందులో ముఖ్యంగా ఎల్లో పక్షి (త్రోటెడ్ బుల్‌బుల్), గ్రీన్ పీజియన్, లార్జ్‌హాక్- కుకు పక్షి జాతులున్నాయి.
- ముఖ్యంగా 27 రకాల సరీసృప జాతులు ఉన్నాయి. మూడు కొత్త రకాల సర్పాలు బయోస్పియర్ రిజర్వు ల్యాబ్ పరిశోధనల్లో వెలుగులోకి వచ్చాయి. స్లెండర్ కోరల్, బ్రైన్ వైన్, ఏలియట్ షీల్డ్‌టైల్ సర్పం ఉన్నాయి.

## హార్సిలీ హిల్స్ - జీవరాశుల మనుగడ :-

హార్సిలీ హిల్స్ సముద్ర మట్టానికి 4,312 అడుగుల ఎత్తులో ఉన్న ఈ కొండ జీవరాశుల నిలయం. ఇక్కడ విభిన్న పరిస్థితులలో జీవరాశుల మనుగడపై 20 సం॥ క్రితమే అటవీశాఖ పరిశోధనలు చేపట్టింది. ఇక్కడి ప్రాంత జీవ వైవిధ్యాన్ని ఈ క్రింది చిత్రాల ద్వారా మనం అవగాహన చేసుకున్న

**రజిత వర్ణపు కోడి**




ఈశాన్య భారతం, చైనాల్లో మాత్రమే రజిత వర్ణపు కోడి కనిపిస్తుంది. దీనికి ఆహారంగా చిన్న విత్తులు, క్రిమికీటకాలు అందిచాలి. ఈ కోడిని అక్కడ నుంచి కొండపైకి తెచ్చారు. కొండపైవున్న వాతావరణానికి అనువుగా మనుగడ సాగిస్తోంది. వీటి సంతతి అభివృద్ధి చెందుతోంది.

**నెమళ్లు, పావురాలు**





సాధారణంగా నెమళ్లు, పావురాలు అడవుల్లో కనిపిస్తాయి. మైదాన ప్రాంతాల్లోనూ సంచరిస్తాయి. వీటి పెంపకంపై కూడా అటవీ అధికారులు ప్రయోగం చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చోట నెమళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగిస్తుండడంతో వాటిని ఇక్కడే ఉంచే ఏర్పాటు చేశారు. బాతులు, పావురాలకు కావాల్సిన ఆహారం అందిస్తూ పెంపకం చేపట్టారు. ఇవికాక ఇతర జాతుల పక్షులు వున్నాయి.



చిరుతల చర్మాలతో తయారైన చిరుత బొమ్మలు



ప్రకృతి అధ్యయన కేంద్రం



కొలనులో మొసళ్లు

## వన్యప్రాణి సంరక్షణా కేంద్రాలు :-

వన్యప్రాణుల సంరక్షణ కోసం అనేక జాతుల పార్కులను ఈ అడవులలో నిర్మించడం జరిగింది. మనదేశంలో 66 జాతీయపార్కులు 368 శాంక్చురీలు ఉన్నాయి.

ఉదా॥ అంతరించిపోతున్న పెద్దపులులను రక్షించడానికి 1972లో పెద్దపులుల ప్రాజెక్ట్ ...

## * ఆంధ్రప్రదేశ్ లో వన్యప్రాణి సంరక్షణా కేంద్రాలు. *

| క్రమ సంఖ్య | కేంద్రం | స్థానం | రక్షింపబడు జంతువులు. |
|---|---|---|---|
| 1. | ఇందిరా గాంధీ జూ | వైజాగ్ | డాల్ఫిన్, ఉప్పు నీటి చేపలు. |
| 2. | పులికాట్ | నెల్లూరు జిల్లా | స్టార్క్స్, పెలికాన్, ఫ్లెమింగో వంటి వలస పక్షులు.... |
| 3. | తేలి నీలాపురం | శ్రీకాకుళం జిల్లా | వలస పక్షులు. |
| 4. | పాకాల్ శాంక్చుయరి | వరంగల్ | పెద్దపులి, కొండగొర్రెలు. |
| 5. | మహవీర్ వనస్థలి | హైదరాబాద్ | లేడి, జింకలు. |
| 6. | నేషనల్ పార్క్ | శ్రీశైలం | పెద్దపులి, మొసలి. |
| 7. | కొండపల్లి | కృష్ణా జిల్లా | లేడి, జింకలు. |

| | | | |
|---|---|---|---|
| 8. | పాపి కొండలు | కృష్ణా జిల్లా | లేడి. |
| 9. | కిన్నెర సాంక్చ్యువరీ | ఖమ్మం | పెద్దపులి, ఎలుగుబంటి, లేడి. |
| 10. | ఎత్తిపోతల (క్రొకోడైల్ ఫారెస్ట్) | గుంటూరు. | మొసళ్లు. |
| 11. | పాకాల సాంక్చ్యువరీ | వరంగల్ | పెద్దపులి, కొండచిలువ. |

## * జాతీయ పార్కులు *

| క్రమ సంఖ్య | పార్కు పేరు | ప్రాంతం | సంరక్షణా జంతువులు. |
|---|---|---|---|
| 1. | శ్రీ వెంకటేశ్వర వన్య ప్రాణి సంరక్షణా వనం | చిత్తూరు జిల్లా | పునుగు పిల్లి, మూషిక జింక. |
| 2. | మృగవని జాతీయ ఉద్యాన వనం | హైదరాబాద్ | జింకలు, లేడి. |
| 3. | ఇందిరాగాంధీ జాతీయ ఉద్యాన వనం | విశాఖ పట్నం. | ఏనుగులు, జింకలు మొసళ్లు. |
| 4. | మహావీర్ హరిణ వనస్థలి. జాతీయ పార్కు | హైదరాబాద్ | లేడి, జింకలు. |


## ముగింపు :-

మానవుడు అదృష్టవశాత్తు సమయం మించి పోకుండా తనతప్పును తెల్చుకొని వన్యప్రాణి సంరక్షణకై వాటి మనుగడకై నిరంతరం పాటు పడుతున్నాడు. వాటిని తరువాతి తరం వారికి అందించవలసిన బాధ్యత మనందరిపైన వుంది. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. నేడు నశించిపోతున్న అనేక వన్య ప్రాణులను జెనెటిక్ ఇంజనీరింగ్, సంకరణం వంటి పద్ధతుల ద్వారా సృష్టిస్తున్న వాటి వాటి సంఖ్య పెంచుతున్నారు. ప్రవర్తనను తెల్పుతున్నారు. అయినా ఈ పద్ధతి తప్పించే పని అవుతుంది. నేడు నశించి పోతున్న వన్య జంతువులను సంరక్షించడానికై ప్రభుత్వ వ్యతిరేకంగా ముందుగా మేలుకోవడం వంటి ద్వారా మరియు కఠినతర చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణులకు మనం సంరక్షించగలం. ఇది మనందరి బాధ్యత. ఇదే అంతర్జాతీయ లక్ష్యం.

### తాజా జంతు గణాంకాలివి

సాక్షి జీవని

| | |
|---|---|
| చిరుత పులులు (ప్యాంతర్లు) : (మగవి 9, ఆడవి 10 , పిల్లలు 8 ) | 27 |
| ఏనుగులు : ( మగవి 5, ఆడవి 7, పిల్లలు 5, వీటిలో మూడు ఏనుగులకు దంతాలున్నాయి) | 17 |
| ఎలుగు బంట్లు – | 42 |
| చుక్కల జింకలు– | 902 |
| కణుతులు | 135 |
| వైల్డ్‌బోర్ – | 569 |
| నిల్గై – | 17 |
| చౌసింగా – | 55 |




The End

ప్రకృతిని చదివేవారికి పుస్తకాలను
చదివితే వచ్చేదానికంటే ఎక్కువ జ్ఞానం కల్గుతుంది.
ఎక్కడో నేర్చుకోవలసిన అవసరం లేదని ప్రకృతిలోని
చెట్లు పుట్టలు మనకు నేర్పిస్తాయి

– G. ఉ. కార్తిక్